





# కరపత్రం

SINCE 2014

శుక్రవారం నవంబర్ 07 2025 | సంపుటి : 2 | సంచిక : 33 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4






## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

- గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు
- గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం
- ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు

**హైదరాబాద్,నవంబర్6 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే వఖొందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు.

మిగతాది 2లో

## జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

» చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు
» ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి
» ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
» బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి
» మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశానిర్దేశం



**హైదరాబాద్,నవంబర్6 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజక వర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోలు నిర్వహించడంతోపాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్ర స్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సీఎం రేవంత్ రెడ్డి....ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశంచేసినట్లు తెలుస్తోంది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలువబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు అందరూ మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

02




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### మూడ్రోజుల పాటు మందు బంద్

**హైదరాబాద్,నవంబర్6 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు,



## ప్రధాని మోడీతో సరదాగా సాగిన క్రికెటర్ల సంభాషణ

- చదువుకున్న స్కూళ్లకు వెళ్లి స్ఫూర్తి నింపాలని మోడీ సూచన
- నూనె వాడకాలు తగ్గించేలా, ఒబిసిటీపైనా ప్రచారకర్తలుగా నిలవాని హితవు



2లో..

## ఓట్చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

» సేకిరించిన సంతకాల దస్త్రాలను ఢిల్లీకి రవాణా
» జెండా ఊపి ప్రారంభించిన పిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ,నవంబర్6 :** బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కుల్లో ఢిల్లీకి పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు.



2లో..

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా

» మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి
» కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్

**హైదరాబాద్,నవంబర్6 :** కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు.



2లో

## తెలంగాణ కల్చర్ పుణ్యం కెటిఆర్‌దే - తుమ్మల

**హైదరాబాద్,నవంబర్6 :** సీఎం రేవంత్ రెడ్డి పెట్టే ఇబ్బందుల కారణంగానే పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తెలంగాణలో డ్రగ్, గన్ కల్చర్ తెచ్చిందే కేటీఆర్ అని ఆరోపించారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

### ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది

### ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్

» సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే
» ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో
» మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి



2 లో

**హైదరాబాద్,నవంబర్ 6 :** గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం



2లో..

### చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణ మ్యాప్‌ను సమర్పించండి - హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్:** పాతబస్తీలో మెట్రో నిర్మాణ విషయంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది.

## చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణ మ్యాప్‌ను సమర్పించండి: హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్:** పాతబస్తీలో మెట్రో నిర్మాణ విషయంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో నిర్మాణాల వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని, పురావస్తు అనుమతి కూడా తీసుకోలేదని ఏపీడబ్ల్యూఎఫ్ పిటిషన్ దాఖలు చేసింది.



మిగతాది 2లో

## రేవంత్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఆగ్రహం

### ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు

**హైదరాబాద్,నవంబర్6** ముస్లింల పట్ల బెదరింపు ధోరణితో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారని, అతనిపై చర్య తీసుకోవాలని బీఆర్కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డిని కలిసిన శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, మహ్మద్ షకీల్, బీఆర్ఎస్ నేతలు ప్లలె రవికుమార్, కిశోర్ గౌడ్, సల్మాన్‌ఖాన్‌తో పాటు ఇతర బీఆర్ఎస్ మైనార్టీ నేతలు కలిసి ఫిర్యాదు చేశారు.



# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ బుధవారం హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధి బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటర్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.

# ప్రధాని మోడీతో సరదాగా సాగిన క్రికెటర్ల సంభాషణ

మొదటిపేజీ తరువాయి

ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్-2025 లో విజేతగా నిలిచిన భారత జట్టు బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ వారితో సరదాగా ముచ్చటించారు. అలాగే వారికి పలు సూచనలు చేశారు. గెలుపు అనే ఉత్సాహంలో ఉండడంతో పాటు, ప్రజల్లో క్రేజీ ఏర్పడినందున దానిని పాజిటివ్‌గా ఉపయోగించాలన్నారు. ఎవరికి వారు తాము చదువుకున్న స్కూళ్లకు వెళ్లి అక్కడి విద్యార్థులతో ముచ్చటించాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపిన వారు అవుతారని ప్రధాని అన్నారు. అలాగే వారు కూడా మిమ్ములను చూసి స్ఫూర్తి పొందుతారని అన్నారు. వారినుంచి కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఆ తరవాత ఏవైనా మూడు స్కూళ్లను ఎంచుకుని సందర్శించాలన్నారు. అంతేగాకుండా నూనె ఉపయోగాలను తగ్గించడం, ఒబిసిటీ మీద ప్రచారం చేయడం వంటివి చేయాలని మహిళా క్రికెటర్లకు సూచించారు. ఈ క్రమంలో పలువురు తమ అభిప్రాయాలను మోడీతో పంచుకున్నారు. మోడీ పట్ల భారత స్టార్ క్రికెటర్ దీప్తి శర్మ అభిమానం చాటుకుంది. ఆయనను నేరుగా కలవాలని ఎన్నాళ్ల నుంచో ఎదురు చూస్తున్నానని.. ఇప్పటికి తన కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేసింది. ప్రధాని మోదీతో దీప్తి మాట్లాడుతూ.. 'మిమ్మల్ని కలవాలని ఎన్నాళ్లుగానో వేచి చూస్తున్నా. ఈరోజు నేను సంతోషంగా ఉన్నాను. 2017లో మీరు మాతో ఓ మాట చెప్పారు. అవరోధాలను అధిగమించి సవాళ్లను సమర్థవంతంగా పూర్తి చేసినవాళ్లే అసలైన ఆటగాళ్లు అని మీరన్నారు. కఠినంగా శ్రమిస్తే తప్పక ఫలితం వస్తుందని చెప్పారు. మీ మాటలు, సలహాలు మాలో స్ఫూర్తిని నింపాయి' అని దీప్తి శర్మ ప్రధాని మోదీతో పేర్కొంది. ఈ క్రమంలో మోదీ లార్డ్ హనుమాన్ టాటూ మీకెలా ఉపయోగపడుతుంది? అని దీప్తిని అడిగారు. ఆమె సమాధానం ఇస్తూ.. 'నా కంటే నేను హనుమాన్‌నే ఎక్కువగా నమ్ముతాను. నా ఆట మెరుగుపడటానికి ఆయన మీదున్న నా నమ్మకం, సానుకూల దృక్పథమే కారణం' అని దీప్తి బదులిచ్చింది. కాగా మహిళల వరల్డ్‌కప్-2025లో భాగంగా సౌతాఫ్రికాతో ÷నైల్లో దీప్తి శర్మ 58 పరుగులు చేయడంతో పాటు.. ఐదు వికెట్లు తీసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. టోర్నీ ఆసాంతం మంచి ప్రదర్శన కనబరిచి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా దీప్తి శర్మ నిలిచింది. మహిళల వన్డే వరల్డ్‌కప్ గెలిచిన హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత బృందం బుధవారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మాయిలతో ప్రధాని మోదీ సరదాగా ముచ్చటించారు. ప్రతి ప్లేయర్‌తో సంభాషించి వారి వద్ద నుంచి అనేక విషయాలను రాబట్టారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీకి ఓ ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. ప్రధానితో సంభాషణ సందర్భంగా టాపార్డర్ బ్యాటర్ హర్లీన్ డియోల్ ఓ ఆసక్తికర ప్రశ్న అడిగింది. 'మీ స్కిన్ ఎప్పుడూ చాలా గ్లోగా కనిపిస్తుంది. మీ స్కిన్ టోన్ రహస్యం ఏంటి సర్..?' అని ప్రశ్నించింది. ఈ ప్రశ్నతో అక్కడ నవ్వులు విరబూశాయి. ఇక ఊహించని ఈ ప్రశ్నకు ప్రధాని తొలుత ఆశ్చర్యపోయారు. 'నేను వాటి గురించి అంతగా ఆలోచించను' అంటూ సమాధానమిచ్చారు.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.

# తెలంగాణ కల్చర్ పుణ్యం కెటిఆర్‌దే

మొదటిపేజీ తరువాయి

పారిశ్రామిక వేత్తలు తెలంగాణ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. గురువారం (నవంబర్ 6) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో ఓట్ల కోసం ఇచ్చిన వాగ్దానాలు, లక్షలాది కోట్ల బాకీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బంది కరంగా ఉన్నప్పటికీ గడిచిన 20 నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కు లేదన్న తుమ్మల.. పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు రోజుకొకరు తెలంగాణకు వస్తున్నట్లు చెప్పారు.

# రేవంత్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ముస్లింలపై జరుగుతున్న దాడులు, ముస్లింలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. తక్షణమే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డిని కోరారు. ముస్లింలపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఈవో సుదర్శన్ రెడ్డికి వేర్వేరుగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు, మైనార్టీ నేతలు ఫిర్యాదు చేశారు.

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారానికి గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. మంత్రులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రోజుకో సర్వేను వదులుతూ ప్రజలను, ఓటర్లను బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తోందని, ఫీల్డ్ లో కాంగ్రెస్ కు బలం ఉందని, నవీన్ యాదవ్ మంచి మెజార్టీతో విజయం సాధిస్తారని గ్రౌండ్ రిపోర్టులు చెబుతున్నాయని అన్నారు. ప్రచారానికి ఇంకా మూడు రోజులే మిగిలి ఉందని, ప్రతి గంటనూ సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఓటరుకు మన వాయిస్ చేరాలని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చేర్చే బాధ్యతను మంత్రులు, పార్టీ నాయకులు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజుల్లో పోల్ మేనేజ్మెంట్ పై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటి వరకు సాగిన ప్రచారంపై రివ్యూ చేశారు. ఈ సెగ్మెంట్ లో పోలింగ్ పర్సంటేజీ పెంచడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం ఈ రివ్యూలో సూచించినట్టు సమాచారం. ఇక్కడ మొత్తం 4,01,365 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,08,561మంది, మహిళలు 1,92,779 మంది, ఇతరులు 25 మంది ఉన్నారు. వీళ్లంతా 139 పోలింగ్ కేంద్రాల్లోని 407 పోలింగ్ బూత్ లలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ చాలా తక్కువగా పోలింగ్ శాతం నమోదవుతోంది.ఇక్కడ 2009 లో 52.76శాతం , 2014లో 50.18, 2018లో 45.59 2023లో 47.49 శాతం పోలింగ్ నమోదవుతోంది. దానిని పెంచడం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రం వరకూ వచ్చేలా చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా దృష్టి సారించాలని సీఎం చెప్పినట్టు సమాచారం. దీంతో పాటు బస్తీల వారీగా పరిస్థితిని కూడా సీఎం సమీక్షించినట్టు తెలుస్తోంది.

# చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణ మ్యాప్‌ను సమర్పించండి

మొదటిపేజీ తరువాయి

మెట్రో నిర్మాణాల వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని, పురావస్తు అనుమతి కూడా తీసుకోలేదని ఏపీడబ్ల్యూఎఫ్ పిటిషన్ దాఖలు చేసింది. చారిత్రక కట్టడాల సమీపంలో ఎలాంటి పనులు చేపట్టొద్దని నిబంధనలున్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపించారు. పాతబస్తీ అభివృద్ధికి మెట్రో ఎంతో కీలకమని కోర్టుకు వివరించారు.మెట్రో రెండో దశ డిజైన్, నిర్మాణ పనుల గురించి ప్రధాన న్యాయమూర్తి ఏఏజీని ప్రశ్నించారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు రెండో దశ మెట్రో పనులు చేపట్టినట్లు ఏఏజీ వివరించారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేశారన్నారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని కోరింది. నిర్దేశిత చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

# చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణ మ్యాప్‌ను సమర్పించండి: హైకోర్టు ఆదేశం

మొదటిపేజీ తరువాయి

చారిత్రక కట్టడాల సమీపంలో ఎలాంటి పనులు చేపట్టొద్దని నిబంధనలున్నాయని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపించారు. పాతబస్తీ అభివృద్ధికి మెట్రో ఎంతో కీలకమని కోర్టుకు వివరించారు.మెట్రో రెండో దశ డిజైన్, నిర్మాణ పనుల గురించి ప్రధాన న్యాయమూర్తి ఏఏజీని ప్రశ్నించారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు రెండో దశ మెట్రో పనులు చేపట్టినట్లు ఏఏజీ వివరించారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడానికే పిటిషన్ దాఖలు చేశారన్నారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని కోరింది. నిర్దేశిత చారిత్రక కట్టడాల వద్ద మెట్రో నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది.

# విషాహారంత తిని 140 గొర్రెలు మృత్యువాత

నల్లగొండ జిల్లా వేములపల్లిలో దారుణం జరిగింది. మేత మేస్తూ అకస్మాత్తుగా సుమారు 140 గొర్రెలు మృతి చెందాయి. పొలంలో గొర్రెలు ఎక్కడిక్కడ ఉన్నచోటనే మృత్యువాత పడ్డాయి. చనిపోయిన గొర్రెలు సూర్యాపేట జిల్లా పెనుపాడు మండలం అనంతారం, అన్నారం, దోసపాడు గొర్రెల కాపరులకు చెందినవి. గురువారం ఉదయం పొలంలో మేత మేస్తుండగా..గొర్రెలన్నీ ఒక్కసారిగా ఉన్నచోటనే చనిపోయాయి. ఈ ఘటనలో గొర్రెల కాపరులు ఆందోళన చెందారు..ఒక్కొక్కటిగా చూస్తుండగానే 140 గొర్రెలు చనిపోవడంతో లబోదిబోమంటున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పశుసంవర్ధక శాఖ అధికారులు మృతి చెందిన గొర్రెలను పరిశీలించారు. విష ఆహారం తినడం వల్లనే గొర్రెలు మరణించినట్టు భావిస్తున్నారు అధికారులు. మరణించిన గొర్రెలకు పోస్టుమార్టం నిర్వహించనున్నారు అధికారులు.

# గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా

మొదటిపేజీ తరువాయి

ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 07 2025

## జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కలిసి రండి

- కాంగ్రెస్ అభ్యర్థి గెలిపించుకోండి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి







**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 5**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని వెంగళరావు నగర్ డివిజన్ ఓటర్లకు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, మంత్రులు వాకిటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి రోడ్డు షో లో పాల్గొన్నారు. అనంతరం యూసుఫ్ గూడా, రహమత్ నగర్ డివిజన్ లో ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.బి ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిన అంశాన్ని మరచిపోయి, పదేళ్లు పదవుల్లో ఉన్నామన్న ధ్యాస కూడా లేకుండా అభివృద్ధిపై విమర్శలు గుప్పిస్తోందని, పదేళ్ల పాలనలో ఏం చేశారని సుహాసిని రెడ్డి ప్రశ్నించారు. స్థానికుడైన నవీన్ యాదవ్ నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతారని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్థానిక నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అట్టహాసంగా స్పోర్ట్స్ మీట్ ప్రారంభం.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 6**



మానకొండూరు మండలం దేవంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి వెలిగించి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

జోన్ 3 పరిధిలోని సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ జిల్లాల పరిధిలోని 12 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లకు చెందిన బాలురు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. 6, 7, 8 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్ వంటి క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారు.

కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ప్రిన్సిపాల్ జగన్నాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువత క్రీడలో రాణించాలి.
## యువకులకు వాలీబాల్, నెట్ అందించిన

- దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు




**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 6**
కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం శ్రీరాముల పల్లి గ్రామంలో స్పోర్ట్స్ ఆడుకునేటువంటి గ్రామ యువకులకు వాలీబాల్,నెట్ బహుకరించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామీణ యువత అన్ని రంగాలలో ముందు ఉండాలని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని అన్నారు.తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం గ్రామ యువకులు రాకేష్, వరుణ్,నాగరాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## డా.సురభి శ్రీధర్ కు నంది అవార్డు ప్రధానం

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 06:**




వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసర్చ్ స్ఫూర్తి అకాడమీ, స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆధ్వర్యంలో బుధవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ ముషీరాబాద్ లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో. వివిధ రంగాలలో సేవలందించిన సామాజిక సేవకులకు జాతీయస్థాయి అవార్డులు ప్రధానం చేశారు దీనిలో భాగంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలను గుర్తించి ప్రముఖుల చేతుల మీదుగా సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ నంది అవార్డు ను సురభి శ్రీధర్ కు అందించారు. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది నిస్సహాయులకు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. తను తీసుకుంటున్న ప్రతి అవార్డు తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు. సురభి శ్రీధర్ కు నంది అవార్డు రావడం పట్ల పలురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుకుంటున్నానని సురభి శ్రీధర్ తెలిపారు.

## భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

- 100వ జయంతి మహోత్సవము





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 6**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భగవాన్ సత్యసాయి మందిరంలో మహావతార భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 100 వ జన్మదిన సందర్భంగా తేది 08.11.2025 శనివారం రోజున సా?గం? 04-00 లకు
శోభాయాత్ర ఊరేగింపు కలదు.
స్వస్తిశ్రీ విశ్వావసు నామ సం?ర కార్తీక బ?పంచమి నుండి షష్ఠి వరకు సరియగు తేదీ: 09.11.2025 ఆదివారం రోజున 08.25 ని?లకు వివిధ పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం 03.22 ని?లకు వివిధ హెూమాలు
తేది 10.11.2025 సోమవారం రోజున ఉ?08-22 ని?లకు పూర్ణాహుతి 09-22 ని?లకు
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి విగ్రహ ప్రతిష్ఠ మ? 12-30 ని?లకు నారాయణ సేవ (స్వామివారి అన్నప్రసాద వితరణ)
తేది: 19.11.2025 బుధవారం రోజున సా? 06.00 గంటలకు మహిళ దినోత్సవ సందర్భముగా ప్రత్యేక పూజ కలదు
తేది: 23.11.2025 ఆదివారం రోజున స్వామి వారి జయంతి ఉత్సవాలు ఉదయం నుండి రాత్రి వరకు
సర్వజ్ఞులు, సర్వవ్యాపకులు, సర్వశక్తిమయులు అయిన భగవంతుడు ?శ్రీ సత్యసాయి? అను నామ రూపములతో అవతరించి, కలియుగములో మానవాళినుద్ధరింప, అందరి హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించి, జాతి, మత, కుల, వర్ణ భేదాలకు అతీతముగా విశ్వ మానవాళికి, దైవము యొక్క ఏకత్వమును, మానవత్వం యొక్క సమత్వమును చాటిచెప్పి, అందరిని ప్రేమించు అందరిని సేవించు అన్న దివ్య ప్రభోదముచే మానావళిని దైవోన్ముఖులను గావిస్తున్న అద్భుతమూర్తి భగవాన్ శ్రీ సత్యసాయి.

ఎల్లప్పుడూ సహాయపడు ఎవరినీ బాధించకు అన్న అష్టాదశ పురాణముల సారమును ఒక్క మాటలో చెప్పి, ఇదియే మానవ జీవిత గమ్యంఎఎ అని తెలియజేసి, సర్వులచే ఆ పరోపకార మార్గాన్ని

అనుసరింపజేస్తున్న ప్రేమమూర్తి భగవాన్ బాబా.

ఆ దేవదేవుని శత వర్ష జన్మదిన వేడుకలకు వేదికగా ప్రశాంతి నిలయం అంగరంగ వైభవముగా, ముసాబగుచున్నది. శ్రీ సత్యసాయి పరబ్రహ్మోత్సవం సందర్భంగా విశేషమైన కార్యక్రమములతో పాటు లక్షలాదిమందికి చక్కటి వసతి, మూడుపూటల షడ్రసోపేతమైన భోజన సౌకర్యముల భక్తి, ప్రేమలతో అందించుటకు విస్తృతమైన ఏర్పాట్లు గావించబడుచున్నవి.
ఇది ఒక అద్భుతమైన మహోత్సవం, మానవజీవితములో లభించే అరుదైన ఈ అవకాశాన్ని ప్రేమ, త్యాగములతో కూడిన సేవా భాగ్యముగా మలచుకొని, ఈ పరబ్రహ్మోత్సవములో ప్రతి ఒక్కరు కృతజ్ఞతా పూర్వకముగా పాల్గొని ఆ పరిపూర్ణ ప్రేమావతారి శత వర్ష జన్మదిన ఆశీస్సులు నిండుగా అందుకోవలసినదిగా హృదయ పూర్వక విజ్ఞప్తి
ప్రతిష్ఠా యాగాచార్యులు మండలేముల కపర్తి శర్మ స్మార్థ వేద పండితులు ఉత్తమ పౌరోహిత అవార్డు గ్రహీత శివ కేశవ ఉపాసకులు జమ్మికుంట ఆస్థాన వేద పండితులు. 9908690843
**కార్యస్థలం భగవాన్ శ్రీ సత్యసాయి సేవాసమితి జమ్మికుంట**

## ఈనెల 10వ తేదీ నుండి 15 వరకు ప్రథమ ద్వితీయ అర్ధ సంవత్సరపరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపిన కళాశాల అర్ధ ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట నవంబర్ 5**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతీ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జాతీయ భూమి ప్రతినిధి కి చరవాణి ద్వారా మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలో అర్థ వార్షిక పరీక్షలు సోమవారం10/11/2025 నుండి 15/11/2025 శనివారం వరకు జరుగుతాయి అని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు అందరూ హాజరై పరీక్షలు రాయాలిని వార్షిక పరీక్ష ఫీజు 14 నవంబర్ 2025 చివరి తేదీ కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు తెలిపారు.విధార్థులు అందరూ స్కాలర్ షిప్ ఆన్లైన్ లో అప్లై చేసి జీరాక్స్ పేపర్స్ కాలేజీలో అందజేయాలని తెలిపారు.కళాశాల



ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు తెలియజేశారు విద్యార్థిని విద్యార్థులు పరీక్ష రాస్తున్నటువంటి సమయంలో ఎటువంటి భయాందోళన తినకుండా ధైర్యంగా పరీక్షలను రాయాలని ఎటువంటి ప్రశ్న పత్రంలో అనుమానాలు కలిగిన మీకు సంబంధించిన ఇన్విజిలేటర్ ను సంప్రదించి మీ సమస్యను పరిష్కారం చేసుకోవాలని రానున్న సంవత్సర పరీక్షలలో మంచి మార్కులు తీసుకువచ్చి మన కాలేజీకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులను కోరడం జరుగుతుందని ఇప్పటికే శ్రీమతి శ్రీ రాయరాముమంచి మార్కులు తీసుకువచ్చి మన కాలేజీకి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులను కోరడం జరుగుతుందని ఇప్పటికే శ్రీమతి శ్రీ రాయ రావు సరస్వతి కళాశాల మెదక్ జిల్లాలోని ఒక ప్రత్యేకత ఉందని ఆయన కొనియాడారు అలాంటి మంచి పేరును ఈ సంవత్సరం ప్రథమ విద్య సంవత్సర కళాశాల విద్యార్థిని విద్యార్థులు వేరు ప్రఖ్యాతలను మరింత ప్రఖ్యాతి చెందే విధంగానే వారు పరీక్షలు రాసి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా శ్రీ రాయరాముమెదక్ జిల్లాలోని ఒక ప్రత్యేకత ఉందని ఆయన కొనియాడారు అలాంటి మంచి పేరును ఈ సంవత్సరం ప్రథమ విద్య సంవత్సర కళాశాల విద్యార్థిని విద్యార్థులు వేరు ప్రఖ్యాతలను మరింత ప్రఖ్యాతి చెందే విధంగానే వారు పరీక్షలు రాసి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా శ్రీ రాయ రావు సరస్వతి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకర్షిస్తున్నామని ఆయన తెలియజేశారు

## ఆబ్సెంటిజం సర్క్యులర్ పై ఆందోళనలో కార్మిక వర్గం

- సర్క్యులర్ వెంటనే వెనక్కి తీసుకోవాలి
- టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి




**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 06:**
ఆబ్సెంటిజం సర్క్యులర్ పై కార్మిక వర్గం ఆందోళనలో ఉందని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్ 23న విడుదల చేసిన కార్మికులని ఆందోళన గురి చేస్తుంది అలాగే భయాందోళనలకు, ఉద్యోగాలు ఉంటాయా.. పోతాయా.. సంస్థ స్థితిగతులు ఏంటి అని.. అర్థం కావడం లేదన్నారు. జనవరి 15న వార్నింగ్ లెటర్ నుంచి సస్పెన్షన్ నుంచి ఇంక్రిమెంట్లు కోత నుంచి డిస్మిస్ వరకు రెండున్నర నెలలోనే ప్రక్రియ పూర్తి చేయాలి అనే సర్క్యులర్ కార్మికులను భయాందోళనకు గురిచేస్తుందన్నారు. మెడికల్ బోర్డుకి అప్లై చేసిన కార్మికునికి సంవత్సరాలు తరబడి ఉన్న గాని స్థితిగతులు తెలియవనీ,
ఏడు నెలల నుంచి మెడికల్ బోర్డు పెట్టట్లేదని, అడుగుతే దానికి దానికి షెడ్యూల్ లేదన్నారు. 15, 16 నెలల సర్వీస్ మిగిలిపోయినదని, ఏడు నెలల నుంచి మెడికల్ బోర్డు పెట్టట్లేదు అని అడుగుతే దానికి షెడ్యూల్లెదని, సంవత్సరమైన కాలమైన తర్వాత కూడా అన్ని రకాల ఇంటర్వ్యూలు మెడికల్ పూర్తయి ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారు దానికి షెడ్యూల్ లేదన్నారు. కార్మికుల సంఖ్య తగ్గించాలనే కారణాలతోటే మెడికల్ బోర్డు నిర్వహించట్లేదన్నారు. అలాగే కంపెనీలో విఆర్ఎస్ కాదు సిఆర్ఎస్ అనేది కంపల్సరీ రిటైర్మెంట్స్ స్కీంని కూడా అమలు చేసి కార్మికులను బలవంతంగా వెళ్లగొట్టే కుట్ర చేస్తున్నారన్నారు. గతంలో 100 మాస్టర్లు మూడు సంవత్సరాల లేకుంటే డిస్మిస్ చేసే ప్రక్రియ ఉండేదనీ, ఈరోజు 150 మాస్టర్లకు తక్కువ ఉన్న వార్నింగ్ చార్ సీట్లు ఇంక్రిమెంట్లకు వంటి సర్క్యులర్లను తీసుకువచ్చారన్నారు. 19 మాస్టర్స్ ఒక నెలలో చేసినటువంటి కార్మికుని పేరు నిన్న నోటీసు బోర్డులో వేశారన్నారు. సంవత్సర కాలమంతా పనిచేసే కేవలం ఒక్క నెలలో సర్ఫేస్ అయితే 20 అండర్ గ్రౌండ్ అయితే 16కు తక్కువగా ఉన్న వారిని కూడా పిలమాడము ఏదైతే ఉందో వారిని ఆత్మ అభిమానం దెబ్బ తినే విధంగా మనకే మానసిక ధైర్యం కోల్పోయే విధంగా కంపెనీ వ్యవహరిస్తున్నదన్నారు. అటెండెన్స్ సర్క్యులర్ వెనక్కి తీసుకుని, మెడికల్ బోర్డు నిర్వహణ త్వరలో జరగకుంటే కార్మిక లోకమంతా కలిసొచ్చే కార్మిక సంఘాలతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముందుండి పోరాడుతుందని, త్వరలోనే కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, కోశాధికారి చెల్పురి సతీష్, జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, కేంద్ర నాయకులు పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, వాసర్ల జోసెఫ్ రొడ్డ సంపత్, పల్లె సురేందర్, మురళీకృష్ణ, వెంకట్ రెడ్డి, రమేష్, పులిపాక శంకర్, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా" ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం"

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 6**
హుజురాబాద్ మండలంలోని చిన్నపాపయ్యపల్లి గ్రామంలో ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామంలో ఉన్న ట్రాక్టర్లతో ర్యాలీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ట్రాక్టర్ల అద్భుతమైన ప్రాముఖ్యతను గుర్తించేందుకు, ట్రాక్టర్ యజమానుల అంకితభావాన్ని గౌరవించేందుకు ప్రతి సంవత్సరం నవంబర్ 6న "ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం"ను జరుపుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో ఒక కొత్త సంచలనానికి దారి తీసే అవకాశం కలిగించే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గీసిడి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు పల్లెబోయిన లక్ష్మయ్య, కోశాధికారి నరేడ్ల మధుసూదన్ రెడ్డి, రమణారెడ్డి, సభ్యులు కిషన్ రెడ్డి, అనుమండ్ల వెంకట్ రెడ్డి, పల్లెబోయిన దేవరాజ్, తనుగుల ప్రవీణ్, రాజు, తిరుపతి రెడ్డి ప్రవీణ్ రెడ్డి కొమురయ్య రవీందర్ కుమారస్వామి కిషన్, రొంటల ప్రభాకర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



